TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN TELANGANA సంపుటి : 1 సంచిక: 14 7-6-2025 శనివారం పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancher
Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri





## చీనాబ్ రైల్వే బ్రిడ్జిని

# జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,(సందేశం టైమ్స్): మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధాని మోదీ శుక్రవారం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ అద్భుతమైన నిర్మాణంతో కశ్మీర్ లోయ దేశంలోని మిగిలిన ప్రాంతాలతో రైలు మార్గం ద్వారా అనుసంధానమైంది. ఇది ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భాగం. ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

మిగతా 2లో...

## సీఎం రేవంత్ రెడ్డితో

# మీనాక్షి నటరాజన్ కీలక భేటీ

(సందేశం టైమ్స్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. జుబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు సమావేశమయ్యారు. గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. పార్టీ నేతల అభిప్రాయాలను సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ చర్చించారు. పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించి.. అలాగే అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంతమందిని అబ్జర్వర్స్‌ను నియమించారు. వారందరితో వరుసగా పది




రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ విషయాలన్నీ రేవంత్ రెడ్డికి మీనాక్షి వివరించారు.సమస్యలు చెక్ పెట్టే దిశగా చర్యాలు..

2 లో

## అంతా నిజమే చెబుతా..

# ఈటెలతో కమిషన్ ప్రమాణం



హైదరాబాద్, (సందేశం టైమ్స్)కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈరోజు (శుక్రవారం) బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమీషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. విచారణలో భాగంగా ఆర్థిక మంత్రిగా ఎంతకాలం పనిచేశారు అంటూ ఈటెలను కమిషన్ అడిగింది.అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం చేయాలని

మిగతా 2లో...

## నాణ్యమైన ఆహారం అందించాలి..

### రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్



పెద్దపల్లి, (సందేశం టైమ్స్): మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లాలోని సుల్తానాబాద్, పెద్దపల్లి బీసీ బాలుర వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు.విద్యార్థులు వచ్చేనాటికి పూర్తిస్థాయిలో వసతులు ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు. ప్రతి ఒక్కరికి సకాలంలో యూనిఫాం అందేలా చూడాలన్నారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన వసతి అందించాలనే ఉద్దేశంతో మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాలను ఏర్పాటు చేసిందన్నారు.

# 15 రోజులకోసారి తెలంగాణ కేబినెట్ సమావేశాలు..

(సందేశం టైమ్స్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్? సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్?లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి




వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్? భేటీలు జరిగాయి.

యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం యాదాద్రి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలో రూ.1,500 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఇందిరమ్మ ఇళు,, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అనంతరం తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరవుతారు. సభకు 60వేల మంది హాజరవుతారన్న అంచనాలతో కాంగ్రెస్ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతా 2లో...

# బ్రిటిషర్ల కలను మీరు నిజం చేశారు.. ప్రధానిపై ఒమర్ అబ్దుల్లా ప్రశంసల జల్లు



శ్రీనగర్:(సందేశం టైమ్స్): శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చినాబ్ రైల్ బ్రిడ్జి ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చడంపై ప్రధాన మంత్రిపై కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారని, ఇప్పుడు కశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు.ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటర్ బిహార్ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేసారు.

నా ఎనిమిదేళ్ల వయస్సులో..

చినాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లో పేర్కొంటూ, ఇందులో గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

2 లో

## కంటోన్మెంట్ పరిధిలో

# హైడ్రా కూల్చివేతలు..



(సందేశం టైమ్స్): సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే ప్యాట్నీ నాలా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. కంటోన్మెంట్ పరిధిలో తొలిసారి హైడ్రా కూల్చివేతలు చేస్తోంది. గురువారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. పలు నిర్మాణాలతో ప్యాట్నీ నాళా కుచించుకుపోయినట్లు గుర్తించారు. ఈ కారణంగా భారీ వర్షాలు కురిస్తే.. కంటోన్మెంట్ ముంపు భారిన పడుతుందని భావించి ఈ మేరకు కూల్చివేతలు చేపట్టారు. కంటోన్మెంట్ అధికారుల సహకారంతో ప్యాట్నీ నాళా వెంట నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు.

అల్వాల్‌లో హైడ్రా కూల్చివేతలు..

కాగా గురువారం అల్వాల్‌లోని చిన్నరాయుని చెరువులో ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఉదయాన్నే బుల్డోజర్లు, ఎక్స్‌కావేటర్లతో చిన్నరాయుని చెరువు వద్దకు చేరిన హైడ్రా సిబ్బంది చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాలను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో నిర్మాణదారులకు, హైడ్రా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.

# నాయకులకు యోగ శిక్షణ..



2 లో

# పాఠశాలలకు విద్యార్థి కిట్లు

**కిట్‌లో బ్యాగ్, యూనిఫారం క్లాత్, షూ, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీ, బెల్టు...**

**స్కూళ్లు తెరిచేరోజున పంపిణీ**

**జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 72,727 మంది...**



విశాఖపట్నం, (సందేశం టైమ్స్) :ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎనిమిది వస్తువులతో కూడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు జిల్లాలకు చేరాయి. వాటిని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. స్టూడెంట్ కిట్‌లో బ్యాగ్, మూడు జతల యూనిఫారం కోసం క్లాత్, షూ, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ లేదా పిక్టోరియల్ డిక్షనరీ, బెల్టు ఉంటాయి. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకూ బాలురు 33,930 మంది, బాలికలు 38,697 మంది...మొత్తం 72,627 మంది ఉన్నారు. విశాఖ రూరల్ (చినగదిలి)లో 12,475 మంది, గోపాలపట్నం మండలంలో 8,618 మంది, విశాఖ అర్బన్‌లో 8,365 మంది, భీమునిపట్నంలో 8,014 మంది, సీతమ్మధారలో 7,512, పెందుర్తిలో 7,102, గాజువాకలో 6,224, ఆనందపురంలో 4,239, పెదగంట్యాడలో 3,664, పద్మనాభంలో 3257, ములగాడ మండలంలో 3,148 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతులను బట్టి మూడు సైజులలో కిట్లు సరఫరా చేశారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ పిక్టోరియల్ డిక్షనరీ, ఆరో తరగతి నుంచి ఆక్స్‌ఫర్డు డిక్షనరీ అందజేస్తారు. యూనిఫారానికి సంబంధించి క్లాత్ ఇస్తారు. విద్యార్థులు కుట్టించుకోవాలి. టైలర్ మజూరీ ఖర్చు విద్యార్థి తల్లుల ఖాతాకు ప్రభుత్వం జమచేస్తోంది. కాగా జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్‌కుమార్, సమగ్రశిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, సీఎంవో దేముడుబాబు జిల్లాలో స్టాకు పాయింట్ల వద్ద కిట్లు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం బ్యాగులు పంపిణీ చేయడంతో నెల, రెండు నెలల్లో జిప్‌లు ఊడిపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం, నాణ్యమైన బ్యాగుల సరఫరాపై దృష్టిసారించింది. ఈనెల 12న పాఠశాలల పునఃప్రారంభం రోజున తల్లిదండ్రుల కమిటీలతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ఉన్నత పాఠశాలల్లో స్కూలు రెడీనెస్ కార్యక్రమం నిర్వహిస్తామని డీఈవో ప్రేమ్‌కుమార్ తెలిపారు.

# వివాహ శుభకార్యానికి వచ్చి అనంత లోకాలకు..



*నేలబావి వద్ద గుమికూడిన గ్రామస్థులు, (ఇన్‌సెట్‌లో) అజిత్‌కుమార్ (ఫైల్)*

**నేలబావిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి**

**మృతుడిది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు**

జి.సిగడాం, (సందేశం టైమ్స్) : స్నేహితుడి బంధువుల వివాహానికి వచ్చి ఓ విద్యార్థి మృత్యువాత పడిన ఘటన పెంట గ్రామంలో బుధవారం సాయంత్రం సంభవించగా బయటపడింది. వివాహ వేడుకలు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తాడనుకున్న కుమారుడు మరి రాలేదని తెలుసుకుని ఆ తల్లి తల్లడిల్లగా ఆమెను వారించడం ఎవరితరమూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణం దుగ్గాన వీధికి చెందిన దుగ్గాన అజిత్ కుమార్ (18) విజయవాడలో ఓ ప్రైవేటు యూనివర్సిటీలో బీటెక్ సీఎస్ఈ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సెలవులకు స్వగ్రామం వచ్చిన అజిత్ కుమార్ విజయనగరం జిల్లా సంతకవిటి మండలం పుల్లిట గ్రామంలో తన స్నేహితుడు తామాడ మహేష్ చెల్లి వివాహానికి వచ్చాడు. పుల్లిట గ్రామానికి సుమారు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెంట గ్రామంలో నేల బావి వద్దకు స్నేహితులు తామాడ మహేష్, చిట్టివలస కుమార్, రాజులతో కలిసి స్నానానికి వెళ్లాడు. అజిత్ కుమార్ స్నానానికి దిగి ఈత రాకపోవడంతో బావిలో మునిగిపోతుండగా స్నేహితులు బావి లో దూకి కాపాడేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం కనిపించక పోవడం తో పెంట గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. వారు మృతుడి తల్లి సుజాత కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న తల్లి, చెల్లెలితోపాటు బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని విలపించారు. నేలబావిలో 30 అడుగుల లోతులో నీరు ఉండడంతో గ్రామ స్థుల సహకారంతో మోటార్లతో నీటిని బయటకు తోడించి మృత దేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి శ్రీనివాసరావు 15 ఏళ్ల కింద మృతిచెందగా తల్లి అజిత్ కుమార్‌ని ఉన్నత చదువులు చదివిస్తోంది. కళ్ల ముందు పెరిగిన కుమారుడు విగత జీవిగా కనిపించడంతో ఆమె బోరున విలపించి సొమ్మసిల్లింది. గ్రామస్థుల సమాచారం మేరకు ఎస్ఐ వై.మధుసూదనరావు, ఏఎస్ఐ పి.శంకరరావు సిబ్బందితో గురు వారం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహానికి శవ పంచ నామా చేసి పోస్టుమార్టం నిమిత్తం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జనాభా నిర్వహణపై పోస్టర్ ఆవిష్కరణ



రాజమహేంద్రవరం(సందేశం టైమ్స్): రూరల్‌జనాభా సమతుల్యత సాధించే దిశలో జూన్ 20 లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు. జనాభా నిర్వహణ విధానం పోస్టర్‌ను కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. జనాభా నిర్వహణ విధాన రూపకల్పనలో జిల్లాలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ముఖ్య ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈ నెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు, అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు సలహాలతో కూడిన అభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు రూపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జెడిఎల్.అప్పలకొండ, జెడ్పి సిఇఒ లక్ష్మణ రావు, డిపిఒ వి.శాంతామణి, డిఇఒ కె.వాసుదేవరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌పి బివి.గిరి, జిల్లా భూగర్భ జల అధికారి వై.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు



పల్నాడు జిల్లా (సందేశం టైమ్స్) : తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే కేసుల్లో ఒకర్ని అరెస్టు చేసి రూ.33.50 లక్షలు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు వివరాలను నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. ప్రకాశం జిల్లా పోతవరం గ్రామానికి చెందిన గోపిశెట్టి నాగ మల్లేశ్వరరావు ఈ ఏడాది ఫిబ్రవరిలో నరసరావుపేట మండలం, ఉప్పలపాడు గ్రామంలోని ఒక ఇంట్లో 350 గ్రాములు బంగారం, వెండి ఆభరణాలను చోరీ చేశాడు. ఈ సొత్తును అమ్మడానికి వెళ్తున్న అతన్ని నరసరావుపేట రూరల్ సిఐ రామకృష్ణ నరసరావుపేట మండలం రావిపాడు గ్రామ శివారులో అరెస్టు చేశారు. అతని వద్ద 380, వెండి 6 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై మరో నాలుగు చోరీ కేసులు, దర్శి, గిద్దలూరు, పోలీసుస్టేషన్‌లో హత్యకేసు సైతం ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

# గుళ్లపాడు జంట హత్యల కేసులో ఆరుగురుకి రిమాండ్



మాచర్ల :(సందేశం టైమ్స్): వెల్దుర్తి మండలం గుళ్లపాడు గ్రామ సమీపంలో గత నెల 24వ తేదిన జరిగిన జంట హత్యల కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్ రిమాండ్ విధించారు. నిందితులను పోలీసులు గురజాల సబ్‌జైలుకు తరలించారు. నిందితుల్లో జవిశెట్టి శ్రీను, తోట వెంకటరామయ్య, తోట గురవయ్య, దొంగరి నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, గెల్లిపోగు విక్రమ్ ఉన్నారు. గతనెల 24వ తేదిన బోదిలవీడు-గుళ్ళపాడు గ్రామాల మధ్యలో జరిగిన దాడిలో జవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావు హత్యకు గురవడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. గుళ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి గ్రూపునకే చెందిన దగ్గర బంధువుల మధ్య తలెత్తిన రాజకీయ అధిపత్య విభేదాలే ఈ హత్యలకు కారణమని స్థానికులు చెబుతుండగా అసలు కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# ముదిరిన వివాదం.. శాతవాహన కాలేజ్ నేలమట్టం




విజయవాడ, (సందేశం టైమ్స్): నగరంలోని శాతవాహన కాలేజ్ వివాదం రోజు రోజుకు ముదురుతోంది. రాత్రికి రాత్రే గుట్టుచప్పుడు కాకుండా కాలేజీని నేలమట్టం చేశారు. బోయపాటి అప్పారావు తన అనుచరులతో కలిసి కాలేజీ బిల్డింగ్‌ను కూలగొట్టించారు. కాలేజీ స్థలం తమది అంటూ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకుందాం..

%విజయవాడ నడిబొడ్డున విశాలాంధ్ర రోడ్డులోని శ్రీదుర్గామల్లేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన శాతవాహన కాలేజీ ఉంది. ఈ కాలేజీ స్థలం తమదేనంటూ బోయపాటి అప్పారావు బోర్డులు పాతారు. ఈ వివాదం నేపథ్యంలోనే.. ఇటీవల కాలేజీ ప్రిన్సిపాల్ వంకాయలపాటి శ్రీనివాస్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో.. శ్రీనివాస్‌ను నిందితులు వదిలేశారు. ఇప్పుడు బోయపాటి అప్పారావు తన అనుచరులతో వచ్చి కాలేజీనే కూలగొట్టించారు. బుల్డోజర్ల సహాయంతో కాలేజీ బిల్డింగ్‌లను నేలమట్టం చేశారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలికి చేరుకున్నారు. కూల్చివేతలను అడ్డుకుని, బుల్డోజర్లను స్వాధీనం చేసుకున్నారు.

